క్లుప్తంగా

యూఏఈలో కార్తీకమాస వనభోజనాలు



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): యూఏఈలో రెనాడ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆర్యవైశ్యులు, ఇతరులు కార్తీకమాసం చివరి వారం ప్రత్యేక పూజలు, వనభోజనాలు నిర్వహించారు. యాంకర్స్ స్రవంతి, శరణ్యలు వారితో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులను సత్కరించారు. వేడుకల్లో కృష్ణచైతన్య చక్కినాల, సుంకుసాయి ప్రకాష్, బి.శ్రీనాథ్, విశ్వాస్, సృజన్‌శెట్టి, ఆషిక్, వంశీకృష్ణ, మురళీ మోహన్, మహాలక్ష్మీ, ఇంద్రజ, స్రవంతి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బిల్లులను నిలిపివేయాలి



సిరికొండ: సిరికొండ గ్రామ పంచాయతీ ద్వారా అక్రమంగా బిల్లులను డ్రా చేయకుండా చూడాలని ఎంపీడీవో లక్ష్మీప్రసాద్‌కు స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనుల పేరిట రూ. పన్నెండు లక్షల బిల్లులను డ్రా చేయాలని చూస్తున్నారని, వాటిపై తగిన విచారణ చేయాలని కోరారు. నాయకులు మహేష్‌రెడ్డి, శోభన్, దిగంబర్, దువ్వూరి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



సిరికొండ: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య సిబ్బందికి సూచించారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలోగల సబ్ స్టేషన్ వద్ద బుధవారం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా ఈశ్వరయ్య వినియోగదారుల నుంచి వినతులను స్వీకరించారు. సమస్యలను పరిష్కరించాలని ఆయా విభాగాలకు చెందిన అధికారులకు సూచించారు. ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రపై అవగాహన



ధర్పల్లి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తెలియజేసేందుకు వచ్చే నెల 27 నుంచి ఫిబ్రవరి 9 వరకు 11 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక వాహనాల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. ఎంపీవో రాజేష్, ఏపీవో వినోద, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దామోదర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పాఠశాల స్థలాన్ని కాపాడాలి



నిజామాబాద్‌నాగారం: రూరల్ మండలంలోని కాలూర్ ఉన్నత పాఠశాల స్థలాన్ని కాపాడాలని పీడీఎస్‌యూ నగర కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు వారు బుధవారం నగర మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... పాఠశాల స్థలాన్ని కొందరు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వెంటనే పాఠశాల స్థలాన్ని కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రహరీ నిర్మించాలని కోరారు. నాయకులు ఎస్కే ఆఫర్, రాజేశ్వర్, సజన్ తదితరులున్నారు.

టీజీవీపీ నాయకుల నిరసన

నిజామాబాద్‌అర్బన్: నగరంలో బుధవారం టీజీవీపీ (తెలంగాణ విద్యార్థి పరిషత్) నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా నగర అధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అవకతవకలకు పాల్పడిన టీఎస్‌పీఎస్సీ బోర్డ్ చైర్మన్, సభ్యులందరినీ వెంటనే జైలుకు పంపాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి, విచారణ జరిపించాలన్నారు. నాయకులు సోహేల్, మహేష్, అమాన్, సుజిత్, విష్ణు, అక్మల్, సింహాద్రి, ఆదిత్య, అఖిలేష్, శశాంక్, కార్తిక్, కైఫ్ పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి కృషి

- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా





సమీక్షలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా.. పాల్గొన్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, వారికి అందుబాటులో ఉండి ఎల్లవేళలా నగర అభివృద్ధికి కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణగుప్తా అన్నారు. నగరంలోని రెవెన్యూ అసోసియేషన్ భవనంలో బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్‌తో కలిసి ఎమ్మెల్యే ధన్‌పాల్ సమీక్ష నిర్వహించారు. నగరంలో వివిధ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులు, ఆయా నిధులతో కొనసాగుతున్న ప్రగతి కార్యక్రమాల గురించి కమిషనర్ ఎం.మకరంద్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు పూర్తి సహకారం అందించాలన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు రానున్న ఐదేళ్ల కాలం పాటు స్థానికంగానే అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని వెల్లడించారు. అధికారుల సహకారం ఉన్నప్పుడే ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు వీలవుతుందని, ఈమేరకు అన్ని శాఖల అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. క్రమం తప్పకుండా సమీక్షలు జరుపుతూ నగర అభివృద్ధికి బాటలు వేస్తానని అన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులపై తక్షణమే స్పందిస్తూ, నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఆర్డీవో రాజేంద్రకుమార్, మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ రవీందర్, డీఈవో దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు సన్మానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలో బుధవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తాను, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానం చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామచందర్ గైక్వాడ్, భూషణ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మోతే సాయన్న, రాష్ట్ర కోశాధికారి సుశీల్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివానంద్ నితిన్ తదితరులు ఉన్నారు.



ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

పెండింగ్ పనులన్నీ పూర్తిచేయాలి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని ఆర్ అండ్‌బి అతిథిగృహంలో బుధవారం ఆయన రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని, అయినా స్పందించకుంటే కాంట్రాక్ట్‌ను రద్దు చేసి రీ టెండర్ చేపట్టాలని ఆదేశించారు. త్వరలోనే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శిస్తానని తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల పనులు వేగవంతం చేయాలన్నారు. సబ్ సెంటర్లు, మన ఊరు – మన బడి పనులు త్వరగా పూర్తయ్యేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవాలని ఆదేశించారు. గత సీజన్‌లో వర్షాల వల్ల ధ్వంసమైన రోడ్ల ప్యాచ్ వర్కులు, పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయిరెడ్డి, కెతావత్ యాదగిరి, కంచెట్టి గంగాధర్, అగ్గ భోజన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

భారతీయ సంస్కృతి ఎంతో గొప్పది





భక్తులకు ప్రవచనాలు చేస్తున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామి.. పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ సిటీ: భారతీయ సంప్రదాయం, సంస్కృతి, ధర్మం ఎంతో గొప్పవని, వీటిని ప్రతిఒక్కరూ పాటించి ఆచరించాలని శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. స్వామి విజయ యాత్రలో భాగంగా బుధవారం రాత్రి నగరంలోని గంగాస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రంలో భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. అంతకుముందు స్వామి ఉదయం ఉత్తర తిరుపతి క్షేత్రంలో చంద్రమౌళ్వేర స్వామి వారి ఆరాధన చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆలయ ఫౌండర్ ట్రస్టీ సంపత్, అర్చకులకు స్వామిజీ ప్రసాదాన్ని అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉపాధిహామీ సిబ్బంది





రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధిహామీ సిబ్బంది.. ఐఎంఏ సభ్యులు..

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని బుధవారం రూరల్ పరిధిలోని వివిధ మండలాల ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎఫ్ఏలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధిహామీ సిబ్బంది రెగ్యులరైజేషన్ ప్రక్రియను సత్వరంగా పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

నిజామాబాద్‌నాగారం: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి, సత్కరించారు. ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు దామోదర్, శ్రీశైలం విశాల్ ఆకుల, జలగం తిరుపతిరావు, జయని నెహ్రూ, మురళి కృష్ణా, జీవన్‌రావ్, నీలి రాంచందర్, శ్రీహరి, వినోద్, కుమార్ గుప్తా, బాపురెడ్డి ఉన్నారు.

నిజామాబాద్ సిటీ: ఎమ్మెల్యే భూపతిరెడ్డిని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి జిల్లాల సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, జెండా బాలాజీ మందిరం ఈవో వేణు, ఉద్యోగులు కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.



దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు..

సిరికొండ: తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తాళ్లరామడుగు ఒడ్డెర కాలనీకి చెందిన ప్రజలు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జిల్లాకేంద్రంలో కలిసి విన్నవించారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు.

జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని అభ్యాస స్కూల్ విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి విద్యా, క్రీడా విభాగాల్లో సత్తాచాటారు. ఈసందర్భంగా బుధవారం విద్యార్థులను అభ్యాస స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ అన్నపూర్ణ, డైరెక్టర్ శ్రీనివాస్ వారిని అభినందించారు. ప్రిన్సిపల్ మాధవి, ఇన్‌చార్జి రవి కుమార్, పీఈటీ ఆకుల నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం, బర్ధిపూర్ గ్రామాల్లో బుధవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా కొనసాగింది. ఆయా గ్రామాల్లో అయ్యప్ప సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో ముందుగా గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్పలకు ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పేటతుళ్లై ఆటలు ఆడారు. భక్తి పాటలు, శరణుఘోషతో అయ్యప్ప పడిపూజ ప్రాంగణం మారుమోగింది. అనంతరం అయ్యప్ప మాలధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఎంపీపీలు



మోపాల్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీపీలు బుధవారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు. ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని బాజిరెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీలు అనూష ప్రేమ్‌దాస్, లతా కన్నీరాం, సారిక హన్మంత్‌రెడ్డి, కుంచాల విమల రాజు, రమేష్ నాయక్, తోట రాజన్న, తదితరులు ఉన్నారు.

క్రీడాకారుడికి అభినందన



మోపాల్: మండల కేంద్రంలోని కబడ్డీ క్రీడాకారుడు రాహుల్ ఇటీవల నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఈసందర్భంగా రాహుల్‌ను బుధవారం గ్రామస్తులు అభినందించారు. ఉపసర్పంచ్ రవి కుమార్, నవీన్‌రెడ్డి, పురుషోత్తం, కిరణ్, లింబాద్రి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	ఎక్ట్ర ఆర్డినరీ మెన్(తెలుగు)-10.00, 4.45, 7.35, 10.35 యానిమల్(తెలుగు)-1.00
స్క్రీన్-3	హాయ్ నాన్న -10.10, 1.05, 7.45, యానిమల్(హిందీ)- 4.00, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఎక్ట్రఆర్డినరీమెన్(తెలుగు)-1.30, 10.00
స్క్రీన్-2	యానిమల్(హిందీ)-10.00,6.00, 10.00 యానిమల్(తెలుగు)-2.00
స్క్రీన్-3	సామ్ బహదూర్(హిందీ)-10.20, 4.15 వంకా(ఇంగ్లీష్)-1.30,7.25,10.10
స్క్రీన్-4	యానిమల్(తెలుగు)-11.15,6.30 హాయ్‌నాన్న(తెలుగు)-3.15, 10.30
దేవి	హాయ్ నాన్న(తెలుగు)
నటరాజ్	యానిమల్(హిందీ)
లలితామహల్	యానిమల్(తెలుగు)
విజయ్	ఎక్ట్ర ఆర్డినరీ మెన్(తెలుగు)

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



ధర్పల్లి మండల కేంద్రంలో ఆటోల ర్యాలీ



నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

ధర్పల్లి: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో తమకు ఉపాధి కరువైందని, వెంటనే తమను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో బుధవారం ధర్పల్లి, సిరికొండ మండలానికి చెందిన ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 200 ఆటోలతో డ్రైవర్లు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలో మహిళలెవరూ ఎక్కడం లేదని, దీనివల్ల తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఆటోలు కొన్నామని, ఆటో నడిస్తే తప్ప కుటుంబ పోషణ లేదన్నారు. ప్రభుత్వ విధానం వల్ల ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడ్డాయని వాపోయారు. నెలవారీ ఫైనాన్స్ కట్టలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆటో యూనియన్ సభ్యులు బాబన్న, కోమటి ప్రవీణ్, నవీన్, పురుషోత్తం, బాలకిషన్, అఖిల్, మల్లేష్, గోపి, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె





నిజామాబాద్ హెడ్ పోస్టాఫీస్ ఎదుట సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు.. డిచ్‌పల్లిలో..

నిజామాబాద్ సిటీ: తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండోరోజు బుధవారం కొనసాగింది. జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్‌తోపాటు, అన్ని మండల కేంద్రాల్లోని తపాలా కార్యాలయాల ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు గంగారాం మాట్లాడుతూ.. ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం కేంద్ర సంఘాలు ప్రయత్నిస్తున్నప్పటికీ డిమాండ్లు నెరవేర్చే సూచనలు కనపడటంలేదన్నారు. అందుకే ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయాలని జీడీఎస్, పీజేసీఏ నిర్ణయించి సమ్మెలోకి వెళ్లామన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని డిమాండ్లు పరిష్కరిస్తూ ఆర్డర్స్ ఇచ్చే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదన్నారు. సంఘ ప్రతినిధులు యోగేశ్వర్, ఆశోక్, కార్తీక్, తారచంద్, రాజు, రాజేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఉప తపాలా కార్యాలయం వద్ద తపాలా సిబ్బంది బుధవారం రెండోరోజు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. న్యాయపరమైన 11 డిమాండ్లను సాధించుకునే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. సిబ్బంది కంజర నర్సారెడ్డి, రాజన్న, నల్ల పండిరినాథ్, కొయ్యరవి, చాకి సదానంద్, సింధూజ, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన



నిజామాబాద్ రూరల్: మండలంలోని చక్రధర్‌నగర్ తండా, మల్కాపూర్‌తండా, మాల్కాపూర్ (ఎం) గ్రామాల్లోని పల్లెప్రకృతి వనాలను బుధవారం డీఆర్‌డీవో పీడీ చందర్‌నాయక్ పరిశీలించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ.. పల్లె ప్రకృతి వనాల్లో లక్ష్యం మేర మొక్కల పెంపకానికి ఎర్ర మట్టి, నల్ల మట్టిని మొక్కలను పెంచే బ్యాగుల్లో నింపాలని సూచించారు. కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించాలన్నారు. ఎంపీడీవో మల్లేష్, ఎంపీవో పద్మ, ఉపాధి హామీ అధికారులు ప్రభాకర్‌రెడ్డి, హరిందర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసోత్సవం కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో బుధవారం ధనుర్మాసోత్సవం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉమ్మడి జిల్లాల సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ జాలిగాం గోపాల్, ఈవో వేణులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెలా 17నుంచి వచ్చే నెలా జనవరి 14 వరకు ధనుర్మాసోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 17న సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8గం వరకు తిరుప్పావై ప్రవచనాలు, 23న వైకుంఠ ద్వారం ద్వార స్వామివారి దర్శనం, 24 నుంచి 26 వరకు అధ్యయన ఉత్సవము, 31న స్వామివారికి తులసీ దళములతో విశేష అర్చన, జనవరి 9న రాత్రి అఖండ దీపారాధన, 14న గోదారంగ నాయకుల కల్యాణంము, అన్నదానము నిర్వహిస్తామన్నారు. ధర్మకర్తలు రాముగౌడ్, రాజేశ్వర్, గైని విజయ, పోల కొండ నర్సింగ్‌రావు, తుమ్మ నాగభూషణం, అగ్గు సంతోష్, నాగరాజా చారి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,250	వెండి (కిలో)	75,300
22 క్యారెట్స్	57,396	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	190	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	35
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్